***RELEASED FROM***

***CPI(M) state office***

H.No. 27-30-3, CPI(M) State Committee Office

Akulavari Street, Governor Pet, Vijayawada -2

☎ 0866 - 2577202

E-mail: cpimap@gmail.com

# CPI(M) - CPI

**7.6.2017**

ప్రచురణార్థం/ప్రసారార్థం :

## బిజెపి మతోన్మాదుల దాడులను ఖండించండి

సిపిఐ(యం) కేంద్రకమిటీ కార్యాలయంలోకి బుధవారంనాడు అక్రమంగా చొరబడి, పార్టీ ప్రధాన కార్యదర్శిపైనే మతోన్మాదులు దాడికి పూనుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. వామపక్ష, లౌకిక, ప్రజాతంత్ర శక్తులు ఈ దుశ్చర్యలను ఏకోన్ముఖంగా వ్యతిరేకించాలని కోరుతున్నాం.

న్యూఢిల్లీలోని పార్టీ కేంద్రకమిటీ కార్యాలయం వద్ద పోలీసు బందోబస్తు ఉండగానే సంఘ్‌పరివార్ శక్తులు కార్యాలయంలోకి చొరబడ్డారంటే కేంద్ర ప్రభుత్వం అలసత్వం విదితమవుతోంది. గత రెండుమూడు రోజులుగా మతోన్మాదులు హెచ్చరికలు చేస్తున్న నేపథ్యంలో పోలీసు యంత్రాంగం మరింత అప్రమత్తంగా వ్యవహరించవలసింది. రాజకీయ పార్టీలపై, వాటి నాయకులపై దాడులు చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రమాదకరం. మతోన్మాద శక్తుల వైఖరిని ఖండించాలని ప్రజాస్వామ్య ప్రియులకు విజ్ఞప్తి చేస్తున్నాం. వ్యక్తిగత దాడుల ద్వారా కమ్యూనిస్టు ఉద్యమాన్ని, ప్రగతిశీల భావాలను అడ్డుకోలేరని మతోన్మాద శక్తులు గుర్తెరగాలి.

మతోన్మాదుల ఈ దాడిని ఖండిస్తూ రాష్ట్రమంతటా ఎక్కడికక్కడ నిరసన కార్యక్రమాలు చేపట్టవలసిందిగా కోరుతున్నాము.

**కె. రామకృష్ణ**
సిపిఐ రాష్ట్ర కార్యదర్శి

**పి. మధు**
సిపియం రాష్ట్ర కార్యదర్శి